నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
17 జూలై 2024
పేజీలు 8

**పీవీ సింధు**

మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో పీవీ సింధు రన్నరప్‌గా నిలిచింది. కౌలాలంపూర్‌లో మే 26న జరిగిన మహిళల సింగిల్స్‌లో చైనాకు చెందిన వాంగ్ జి విజయం సాధించింది.

**దీపా కర్మాకర్:** భారత జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ ఏషియన్ సీనియర్ జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్‌లో దీప పసిడి పతకం గెలుచుకుంది. దీంతో ఈ టోర్నీలో స్వర్ణ పతకం గెలిచిన తొలి భారత జిమ్నాస్ట్‌గా దీప రికార్డు సృష్టించింది.

# గిరిజన పర్యాటక సర్క్యూట్ ప్రాజెక్టులో కలిపిన ప్రాంతాలు?

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

**1. పోచంపల్లి గ్రామంలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. ఈ గ్రామానికి ఐక్యరాజ్యసమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2021లో ఉత్తమ పర్యాటక గ్రామంగా అవార్డు ప్రకటించారు
బి. 2017-18లో పోచంపల్లి ఇక్కత్ లోగోకు భౌగోళిక సూచిక ట్యాగ్‌ను పొందింది
సి. పోచంపల్లి ఇక్కత్ చీరలు తెలంగాణలో భౌగోళిక సూచిక పొందిన మొదటి వస్తువులు
డి. భూదానోద్యమాన్ని ఆచార్య వినోబా భావే ఈ గ్రామంలో ప్రారంభించారు
1) బి, సి, డి 2) ఎ, సి, డి
3) సి, డి 4) అన్నీ సరైనవే

**2. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న జలపాతాలను గుర్తించండి?**
ఎ. చింతామణి జలపాతం
బి. బొగత జలపాతం
సి. లక్నవరం సరస్సు
డి. పాచ్చెర జలపాతం
ఇ. సబితం జలపాతం
1) అన్నీ 2) ఎ, బి
3) సి, డి, ఇ 4) ఎ, సి, డి

**3. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. తెలంగాణ రాష్ట్రం కంటే దేశంలో వ్యవసాయ రంగంలో ఎక్కువ శాతం ఉపాధి పొందుతున్నారు
బి. తెలంగాణ రాష్ట్రం కంటే దేశంలో పారిశ్రామిక రంగంలో ఎక్కువ శాతం ఉపాధి పొందుతున్నారు
సి. తెలంగాణ రాష్ట్రం కంటే దేశంలో సేవల రంగంలో ఎక్కువ శాతం ఉపాధి పొందుతున్నారు
1) అన్నీ 2) ఎ, బి
3) బి, సి 4) ఎ, సి

**4. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను జతపర్చండి.**
ఎ. లక్ష్యం- 6 — 1. శుద్ధమైన నీరు, పరిశుభ్రత
బి. లక్ష్యం- 10 — 2. అసమానత, తగ్గించడం
సి. లక్ష్యం- 5 — 3. స్త్రీ, పురుష సమానత్వం
డి. లక్ష్యం- 4 — 4. నాణ్యమైన విద్య
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-2, డి-4

**5. 2011 జనాభా లెక్కల ప్రకారం మురికి వాడల అంశంలో సరైనవి గుర్తించండి?**
ఎ. అధిక మురికి వాడలు గల రాష్ట్రం- తమిళనాడు
బి. మురికి వాడల్లో అక్షరాస్యత- 77.7 శాతం
సి. మురికి వాడల్లో లింగ నిష్పత్తి- 1000:928
డి. మురికి వాడల్లో జనాభా అధికంగా గల రాష్ట్రం- మహారాష్ట్ర
1) బి, సి, డి 2) ఎ, సి, డి
3) అన్నీ 4) ఎ, డి

**6. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | పంచవర్ష ప్రణాళిక |
|---|---|
| ఎ. హరిత విప్లవం | 1. వార్షిక ప్రణాళిక |
| బి. JRY | 2. 5వ ప్రణాళిక |
| సి. PURA | 3. 7వ ప్రణాళిక |
| డి. 20 సూత్రాల పథకం | 4. 10 ప్రణాళిక |
| | 5. 6వ ప్రణాళిక |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-4, డి-5
3) ఎ-1, బి-3, సి-5, డి-4
4) ఎ-1, బి-3, సి-4, డి-2

**7. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. 10వ ప్రణాళికను జాబ్‌లెస్ గ్రోత్‌గా అభివర్ణించింది- మాంటెక్ సింగ్ అహ్లువాలియా
బి. బేకారీ హటావో అని నినాదం ఇచ్చిన ప్రధాని- రాజీవ్‌గాంధీ
సి. గరీబీ హటావో అని నినాదం ఇచ్చిన ప్రధాని- ఇందిరాగాంధీ
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, సి 4) ఏదీకాదు

**8. కింది వాటిని జతపర్చండి.**

| మొదటి పరిశ్రమ | ప్రాంతం |
|---|---|
| ఎ. చక్కెర పరిశ్రమ | 1. బోధన్ |
| బి. స్పాంజ్ ఐరన్ పరిశ్రమ | 2. పాల్వంచ |
| సి. కాగిత పరిశ్రమ | 3. కాగజ్‌నగర్ |
| డి. సిమెంట్ పరిశ్రమ | 4. మంచిర్యాల |

1) ఎ-1, బి-3, సి-2, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2



**9. కింది వాటిలో ఏది సరైనది కాదు?**
ఎ. మూడు రంగాల విధానంలో గృహరంగం, వాణిజ్యరంగం, ప్రభుత్వరంగం గురించి చదవడం జరుగుతుంది
బి. నాలుగు రంగాల విధానంలో గృహరంగం, వాణిజ్యరంగం, ప్రభుత్వరంగం, విదేశీ రంగం గురించి చదవడం జరుగుతుంది
సి. రెండు రంగాల విధానంలో గృహ, వాణిజ్య రంగాల మధ్య సంబంధాన్ని చదవడం జరుగుతుంది
డి. రెండు రంగాల విధానంలో స్వదేశీ రంగం, విదేశీ రంగాల మధ్య సంబంధాన్ని చదవడం జరుగుతుంది
1) ఎ, బి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) డి

**10. కింది వాటిలో ఆర్థికాభివృద్ధి సూచికలో ఇమిడి ఉన్నవి ఏవి?**
ఎ. వాస్తవిక స్థూల దేశీయోత్పత్తి
బి. వాస్తవిక తలసరి ఆదాయం
సి. జనాభా విస్ఫోటనం
డి. మానవాభివృద్ధి సూచీ
ఇ. శ్రమ సాంద్రత పద్ధతులపై అధికంగా ఆధారపడటం
1) సి, ఇ 2) ఎ, బి, డి
3) అన్నీ 4) సి, డి, ఇ

**11. దేశంలో పట్టణ తరగతుల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. తరగతి VI- 5000 కంటే తక్కువ జనాభా
బి. తరగతి V- 5000 నుంచి 9999
సి. తరగతి IV- 10,000 నుచి 19,999
డి. తరగతి III- 20,000 నుచి 49,999
ఇ. తరగతి II- 50,000 నుచి 99,999
ఎఫ్. తరగతి I- 100,000 అంతకంటే ఎక్కువ జనాభా
1) అన్నీ సరైనవే 2) బి, సి, డి, ఇ, ఎఫ్
3) సి, డి 4) ఎ, బి, ఇ, ఎఫ్

**12. తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్ఎంఈ సంస్థలకు అందించే ప్రోత్సాహకాలు ఏవి?**
ఎ. పారిశ్రామిక వినియోగం కోసం కొనుగోలు చేసిన భూమికి 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు
బి. పారిశ్రామిక పార్కుల్లో మహిళా పారిశ్రామికవేత్తలకు స్థలాల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్ అమలు
సి. పారిశ్రామిక స్థలాల కేటాయింపుల్లో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 9 శాతం రిజర్వేషన్ అమలు
డి. ఈ పరిశ్రమల అభివృద్ధి కోసం సింగపూర్‌తో తెలంగాణ రాష్ట్రం ఒప్పందం చేసుకుంది
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) బి, డి

**13. తెలంగాణలోని ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామెరవాయి, మల్లూరు, బొగత జలపాతాన్ని కలిపే ప్రాజెక్ట్?**
1) గిరిజనాభివృద్ధి ప్రాజెక్ట్
2) మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్ట్
3) గిరిజన పర్యాటక సర్క్యూట్ ప్రాజెక్ట్
4) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్ట్

**14. 2021-22లో అత్యధిక పత్తి ఉత్పత్తి చేసిన రాష్ట్రం నుంచి అత్యల్పంగా ఉత్పత్తి చేసిన రాష్ట్రాలను క్రమంలో అమర్చండి?**
ఎ. మహారాష్ట్ర బి. గుజరాత్
సి. తెలంగాణ
1) బి, సి, ఎ 2) ఎ, బి, సి
3) సి, బి, ఎ 4) ఎ, సి, బి

**15. పీఎం ప్రణామ్ పథకం గురించి కింది వాటిలో సత్యం కానిది ఏది?**
1) ఈ పథకం విస్తరణ రూపం పీఎం ప్రోగ్రామ్ ఫర్ రిస్టోరేషన్, అవేర్‌నెస్ జనరేషన్, నరిష్‌మెంట్ అండ్ అమెలియోరేషన్ ఆఫ్ మదర్ ఎర్త్
2) రసాయనిక ఎరువుల వినియోగాన్ని నిరోధిస్తూ ప్రత్యామ్నాయ ఎరువులను ప్రోత్సహించడానికి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు
3) ఈ పథకం ప్రత్యామ్నాయ ఎరువులను 70 శాతం సబ్సిడీ కింద ఇస్తారు
4) ఈ పథకాన్ని 2023 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు

**16. స్వాతంత్ర్యానంతరం దేశంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కింది సంఘటనలను సంవత్సరాలవారీగా అమర్చండి?**
ఎ. తొలి హరిత విప్లవ కాలం
బి. ప్రణాళిక సంఘం ఏర్పాటు
సి. మొదటి పారిశ్రామిక తీర్మానం
డి. మొదటి విదేశీ వర్తక తీర్మానం
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి, ఎ
3) సి, బి, డి, ఎ 4) సి, బి, ఎ, డి

**17. దేశంలో పేదరికానికి కింది అంశాల్లో దోహదం చేసేది?**
ఎ. మితిమీరిన విద్య, నైపుణ్యాలు
బి. భూమి, ఇతర వనరుల అసమాన పంపిణీ
సి. తక్కువ వేతనాలు, అల్పమైన పని పరిస్థితులు
డి. లింగ అసమానత
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) సి, డి

**18. కింది వాటిని జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. వీకేఆర్‌వీ రావు | 1. పేదరికపు అంచనాలు |
| బి. సుఖ్‌మయ్ చక్రవర్తి | 2. జాతీయాదాయ అంచనాలు |
| సి. రాజా చెల్లయ్య | 3. ద్రవ్యలోటు |
| డి. దండేకర్, రథ్ | 4. పన్నుల సంస్కరణలు |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-2, బి-3, సి-1, డి-4

**19. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కు సంబంధించి కింది వాటిని పరిగణించండి.**
ఎ. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏలో వేతనాలు పొందేవారు ప్రాథమిక వాటాదారులు
బి. ఈ పథకంలో తెలంగాణ రాష్ట్రంలో దినసరి వేతనం రూ.300
సి. గ్రామ సభ పథకం అమలు కోసం సామాజిక తనిఖీని నిర్వహిస్తుంది
డి. ఈ పథకం కింద చేపట్టాల్సిన పనులను ఫీల్డ్ ఆఫీసర్ సిఫారసు చేస్తారు
**పై వాటిలో ఏవి సరైనవి?**
1) ఎ, బి 2) అన్నీ సరైనవే
3) ఎ, బి, సి 4) బి, సి, డి

**20. మానవాభివృద్ధి, పేదరికానికి సంబంధించి కింది భావనలను వాటిని ప్రవేశ పెట్టిన సంవత్సరాల ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి?**
ఎ. లింగ సంబంధ అభివృద్ధి సూచిక
బి. భౌతిక జీవన ప్రమాణ సూచిక
సి. మానవ పేదరిక సూచిక
డి. మానవాభివృద్ధి సూచిక
ఇ. బహుముఖ పేదరిక సూచిక
1) బి, సి, డి, ఎ, ఇ
2) బి, డి, సి, ఎ, ఇ
3) ఎ, బి, సి, డి, ఇ
4) బి, డి, ఎ, సి, ఇ

**21. ప్రపంచ దేశాల పట్టణ జనాభా శాతాన్ని జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. జపాన్ | 1. 91 శాతం |
| బి. ఇంగ్లండ్ | 2. 80 శాతం |
| సి. చైనా | 3. 53 శాతం |
| డి. ఇండియా | 4. 31.2 శాతం |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-1, బి-3, సి-2, డి-4

**22. ఐడీబీఐలో సరికాని అంశాన్ని గుర్తించండి?**
ఎ. దీన్ని 1964లో ఏర్పాటు చేశారు
బి. దీని పూర్తి పేరు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి. దీన్ని ఆర్‌బీఐ పరిధి నుంచి వేరు చేసి, భారత ప్రభుత్వం ఆధీనంలోకి 1975లో తీసుకోవడం జరిగింది
1) ఎ, సి 2) సి 3) ఎ, బి 4) బి, సి

**23. కింది వాటిని జతపర్చండి.**

| విప్లవాలు | ఉత్పత్తులు |
|---|---|
| ఎ. పసుపు విప్లవం | 1. పాలు |
| బి. శ్వేత విప్లవం | 2. పండ్లు |
| సి. స్వర్ణ విప్లవం | 3. నూనెగింజలు |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-3, బి-2, సి-1
3) ఎ-3, బి-1, సి-2
4) ఎ-2, బి-1, సి-3

**24. గ్రీన్‌హౌస్ వాయువులకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. గ్రీన్‌హౌస్ వాయువులు భూమి నుంచి వేడిని బయటకు వెళ్లనివ్వకుండా నిరోధిస్తాయి
బి. కార్బన్ డై ఆక్సైడ్ ఒక గ్రీన్‌హౌస్ వాయువు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-2, | 3-2, | 4-1, |
| 5-3, | 6-4, | 7-1, | 8-3, |
| 9-4, | 10-2, | 11-1, | 12-3, |
| 13-3, | 14-2, | 15-3, | 16-4, |
| 17-2, | 18-3, | 19-3, | 20-4, |
| 21-1, | 22-2, | 23-3, | 24-3. |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

